ఢిల్లీనుండి సరాసరి ఇక్కడికి వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ సమాచారమంత్రి రాష్ట్రంలో నిర్మించే ఏ తాలకిచ్చే సబ్సిడీని 50వేల రూపాయలనుండి లక్ష రూపాయలకు హెచ్చించినట్లు తెలిపారు.

గతమూడు సంవత్సరాలలో హైదరాబాదులో నిర్మించిన చిత్రాలకు అంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సబ్సిడీ మంజూరీ చేసిందని మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో నిర్మించిన చిత్రాలకు సబ్సిడీ మంజూరు చేయడంలో ఉదేశ రాష్ట్రాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమని అయన చెప్పారు

రాష్ట్ర సమాచారమంత్రి శ్రీ అన్వారి ఇక్కడ పారిశ్రామిక వేత్తలనూ నిర్మాతలనూ కలుసుకొని హైదరాబాదులో ప్రభుత్వ యాజమాన్యంలో స్టూడియో నిర్మించే అవకాశాలను పరిశీలిస్తారు.

శ్రమజీవులు దేశవ్యాప్త ఉద్యమం నడపాలి

జ్యోతిబసు అభిప్రాయం

జెంషెడ్‌పూర్, ఆగస్టు 5 పి టి ఐ)

శ్రమ జీవులు సామూహికంగా ఉద్యమం సాగించడమే తప్ప ఏ బిహారులోనో, గుజరాత్‌లోనో చెదురు మదురుగా ఉద్యమాలు జరిపినంత మాత్రాన దేశ ప్రభుత్వంలో కాని, సమాజంలోకాని మౌలికమైన మార్పు లేవీ రాజాలవని మార్క్సిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబసు నిన్న అన్నారు.

జయప్రకాశ్ నారాయణ్ చెప్పే పారిశ్రమిక ప్రజాస్వామ్యం అనాన్ని మోసపుచ్చడానికి ఉద్దేశించినదని, వోటు చేయబోయేవారి ముందు నిర్దిష్టమైన కార్యక్రమం ఒకటి ఉండే తప్ప ప్రజాస్వామ్యం ఎలా వికాసం చెందుతుందని శ్రీ బసు ప్రశ్నించారు.

బీహార్ ప్రభుత్వం విద్యార్థులపై చర్యలకు స్వస్తి చెబితే తప్ప విద్యార్థులను కళాశాలలోకి తిరిగి వెళ్లమనేందుగా తాను కోరతానని శ్రీ బసు అన్నారు

బీహార్ అసెంబ్లీని రద్దు చేయాలని, బీహార్ ప్రభుత్వం రాజీనామా చేయాలని కోరుతూ సాగుతున్న ఉద్యమం అధ్వరపాత మైనదని అనడానికి వీలులేదని, అయితే జనసంఘం వంటి పార్టీలు దీనిలో ఉన్నందున మార్క్సిస్టుపార్టీ దీనిలో పాల్గొనలేక పోతున్నదని అన్నారు.

యువరచయితలు ప్రాచీన సాహిత్యాన్ని అవగాహన చేసుకోవాలని సలహా

మద్రాసు, ఆగస్టు 5

ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం మద్రాసులో ఆదివారాన ఇటీవల టి.నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర వివాహ మందిర ఆవరణలో మద్రాసు విశ్వవిద్యాలయం ఆంధ్రోపన్యాసకులు డాక్టర్ గంధం అప్పారావు అధ్యక్షతన సారస్వత సభ జరిగింది

శ్రీ పి గణపతిశాస్త్రి ఉపన్యసిస్తూ ప్రాచీన సాహిత్యాలను అవగాహన చేసుకోవడం యువరచయితలకు బాలాఅవసరం అన్నారు

శ్రీ దాశరథి పద్యసంగీతం కవిత్వంలో స్పష్టత భావగాంభీర్యం అవసరమని వివరించారు

కుమారి బి. శ్రీమతి మహాకవి నేమన కవిత్వంలోని అభ్యుదయ దృక్పథాన్ని వివరించారు

అధ్యక్షులు డాక్టర్ అప్పారావు తమ పద్యసంగంలో కవులు హేతువాద దృక్పథాన్ని అలవర్చుకోవాలనీ, సమాజంపట్ల తమ బాధ్యతను గుర్తించాలని అన్నారు కవులు ఆత్మవంచకులుకారాదని చెప్పారు. మహాకవి వేమన, శ్రీవీరేశలింగం పంతులు వంటివారి మనతను స్మరించినంతమాత్రాన తానవాలనీ ఆదరణద్వారా అభ్యుదయాన్ని సాధించాలనీ అన్నారు.

ఆ తరువాత జరిగిన కవిసమ్మేళనంలో శ్రీయుతులు గోపాలుని రామకృష్ణగారు, తిపురనేని వరప్రసాద్, హుగాపు అమ్మిరాజు, 'అమరా', బి. కిరణసుందర్, బి శ్రీమతి, వి వి ఎస్ ఎస్. ఎన్. మూర్తి, అయ్యగారి శ్రీనివాసరావు, మొదలి శ్రీరామప్రసాద్, కుమారి వి. రాధారాణి, యం. విజయ పాల్గొన్నారు

కార్యదర్శి శ్రీ పి. ఎస్. గోపాలకృష్ణ వందన సమర్పణ చేశారు

కొత్తగూడెంలో శవం బయటపడి సంచలనం

కొత్తగూడెం, ఆగస్టు 5

కొత్తగూడెం పట్టణంలో మొన్న తెల్లవారే సరికి దయారాం అగర్‌వాల్ అనే స్థానిక మార్వాడీ వ్యాపారి యింట్లో అనుమానాస్పద పరిస్థితిలో 26 సంవత్సరాల వయసుగల అలపాటి నాగభూషణం అనే వ్యక్తి చచ్చిపడిఉండడం తీవ్రమైన సంచలనాన్ని రేకెత్తించింది

మృతుడు నాగభూషణం సమీపంలోని పాల్వంచ గ్రామ కాపురసుడు ఇద్దరుపిల్లల తండ్రి. వైశ్య కుటుంబానికి చెందినవాడు. దయారాంకు, మృతుడు కొంత పెరకం బాకీ ఉన్నాడని తెలుస్తున్నది.

మరణానికి ముందు రాత్రి 9.40 గంటలకు మృతుడు నాగభూషణం స్థానిక రవి లాడ్జిలో గది అద్దెకు తీసుకున్నాడు. లాడ్జి రిజిస్టరులో అతని పేరు నమోదు అయి వున్నట్టుగా పోలీసులు సుబ్బారావు విలేకరులకు చెప్పారు. సుమారు పది గంటల రాత్రి సమయంలో మార్వాడీ వ్యాపారి దయారాంవచ్చి నాగభూషణాన్ని తోడ్కొని పోయినట్టుగా ఆయన వివరించారు.

స్థానిక ప్రముఖుడు శ్రీ బాదుగుండ రంగారావు ఒక పత్రికా ప్రకటనలో ఈ దుర్ఘటనపై సంపూర్ణమైన దర్యాప్తు జరిపించి, మృతుని కుటుంబానికితగిన న్యాయం చేయవలసిందిగా జిల్లాపోలీసు సూపరింటెండెంటును ఒక విజ్ఞప్తి పత్రంలో కోరారు.

పోలీసులు యింతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు డి యస్ పి శ్రీ కె. నీలం రెడ్డి ఆధ్వర్యంలో సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ వెంకటరెడ్డి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

అర్జెంటైనాలో భారతీయ వాస్తు శాస్త్రవేత్తకు ప్రథమ బహుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 5

అర్జెంటైనాలో వాస్తుశాస్త్ర వేత్తగా ప్రకీర్తి పొందుతున్న భారతీయుడు శ్రీజితేంద్ర మోహన్ అన్నా అర్జెంటినా నుండి వెలువడే సుప్రసిద్ధ దిన పత్రిక 'లాప్రెంసా' కోసం పనుతం బ్యూనోస్ ఎయిర్స్‌లో జరుగుతున్న అంతర్జాతీయ వ్యవసాయ పారిశ్రామిక పదర్శనలో ఒక పదర్శనశాలకు రూపకల్పన చేసినందుకు ప్రథమ బహుమతి సంపాదించారు ఈ పదర్శనలో కృషిచేసినందుకు భారతీయుడు ప్రథమ బహుమతి సంపాదించడం ఇది రెండవ సారి.

మద్దుకూరి మృతికి అ. ర. సం. సంతాపం

మదరాసు, ఆగస్టు 5

శ్రీ ఆనిసెట్టి సుబ్బారావు ఈ క్రింది పకటన చేసున్నారు

"మార్క్సిస్టు మేధావి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ముద్దుకూరిచంద్రశేఖరరావు మరణం వల్ల ఆంధ్రజాతికి తీరనినష్టం జాటిల్లింది. అయన నిరాడంబరుడు, నిస్వార్థజీవి. అయన జీవితమేత్యాగమయం. ఆంధ్రదేశంలోని ప్రజా ఉద్యమాల నిర్మాణంలో అయిన కృషి అపారమైనది

"అభ్యుదయ సాహిత్యోద్యమానికి మొదటి నుండీ మార్గదర్శిగా ఉంటూ, ఈ నాటి పరిస్థితులలో అ ర సం ను రచయితలే స్వతంత్రంగా నడుపుకోవడం సముచితమని సలహా యిచ్చిన శ్రీ "చందం" దూరదృష్టి అ. ర. సం. కు నవచేతన్యాన్ని ప్రసాదించింది"

ఇంటర్ తప్పిన వారికి గ్రేస్ మార్కులకై విజ్ఞప్తి

కొత్తగూడెం, ఆగస్టు 5

ఇటీవల ప్రకటించిన ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాలకు 20 గ్రేస్ మార్కులు కలపాలని కోరుతూ, కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ఆకాశవాణి

బుధవారం 7-8-1974

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తిమంజరి 6-45 పొలం పనులు 6-55 జంట సమ్మేళనం 7-15 ఈ పాట నేర్చుకుందాం 7-30 సంగీత సుర 7.40 పాంతీయ వార్తలు 7-45 లలిత సంగీతం 8.20 షేక్ హుస్సేన్ సాహెబ్: 9.00 సంస్కృతములో వార్తలు 9.10 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు 12-05 షేక్ హుస్సేన్ సాహెబ్: 12.20 హిందీ పాఠం 12.40 బాలుర కార్యక్రమము 1.10 చిత్రసీమ 1-35 పాడి-పంట 1.30 మహిళా సమాజం 1.59 వాతావరణ సూచన 2-10 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ 5-30 విజయవాడవలె 6.05 పాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6.25 స్థానిక పకటనలు 6-30 గామలక్ష్మి కదంబ కార్యక్రమము 6.55 మాటామంతి 7-15 ఇల్లు-వాకిలి 7-40 సేద్య సమాచారం 7-45 బాల్తాలాపాని 8-00 షేక్ హుస్సేన్ సాహెబ్: 8.30 మీరు కోరిన పాటలు 9.15 సంతరంగం 9.45 రాగం, తానం, పల్లవి: 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-40 ఈశ్వరఅల్లా తేరోనామ్ యువవాణి 7-05 హిందూస్థానీ సంగీతం: 7.20 తరుణ తరంగిణి 7.30 ఫిల్మ్‌గానే 8-10 కర్ణాటక సంగీతం 8-25 చిత్రసీమ 9.00 ఫిల్మ్‌గానే 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 1-45 వాద్య సంగీత 2-00 రాగ నైవిద్య 2-20 ఫిల్మ్‌గానే 2-30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2.50 ఆలీ అక్బర్‌ఖాన్, నరోడీ 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ యువవాణి 5.30 హిందూస్థానీ 5.45 ఫిల్మ్‌గానే 6.10 ఉర్దూలో కార్యక్రమము 7.05 పాశ్చాత్య సంగీతం 7.20 చిత్రసీమ 7.50 మీరు చదువారా? 8.05 కన్నడ కార్యక్రమము 8.35 నేడు పార్లమెంట్‌లో 9.00 నిర్మలాదేవి 9-30 నరింగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి

శాంతి మండలంగా హిందూమహాసముద్రం

స్వరణ్‌సింగ్ పునరుద్ఘాటన

సింగపూర్, ఆగస్టు 5

(ఎ.డి ఎన్, పి టి ఐ)

హిందూ మహాసముద్రాన్ని విదేశీ స్థావరాలు లేని శాంతి మండలంగా ఉండాలన్న భారత దేశపు వైఖరిని విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నిన్న పునరుద్ఘాటించారు.

ఈ ప్రతిపాదనపై ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌దేశాల వైఖరులపట్ల అయన సంతృప్తిని కూడా ప్రకటించారు.

మూడు రోజుల పర్యటనపై ఇక్కడికి వచ్చినవెంటనే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ హిందూ మహా సముద్రంలో విదేశీ స్థావరాలేవీ ఉండరాదన్నారు ఈ ప్రాంతాన్ని శాంతి మండలం చేయాలనే ప్రతిపాదన పట్ల ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వైఖరి బాగుంది

లుసాకా అల్లర్లలో జరిగిన అలీన రాజ్యాల సభలో తీసుకున్న నిర్ణయాలకు అగ్నేయాసియాదేశాలు అంటే సింగపూర్, మలేసియా, ఇండోనేషియాలు ఆమోదాన్ని తెలియపరిచాయని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

సరకుఉన్న లారీలో ప్రయాణీకుల్ని ఎక్కించినందుకు శిక్ష

సూర్యాపేట, ఆగస్టు 5

సరకుఉన్న లారీలో ప్రయాణీకుల్ని ఎక్కించుకొని, మోటారు వాహనాలనిబంధనల్ని ఉల్లంఘించిన నేరానికిగాను ఒక లారీడ్రైవరును మంజూరునగర్ జడ్జి పయట్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ సి. వెంకటేశ్వరరావు అరువేలల కఠినశిక్ష 50రూపాయల జుర్మానా విధించారు.

హైదరాబాద్ జిల్లాలో వచ్చేనెల లోగా హరిజనులకు భూముల పంపిణీ పూర్తి

హైదరాబాద్ ఆగస్టు 5

సమాజంలో సరిసమానత్వం, చెడ్యూలుకులాల, షెడ్యూలు తెగల ప్రజల సామాజిక ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడానికి హైదరాబాదుజిల్లాలో అనేక సేవ అభివృద్ధి పథకాలను అమలు జరుపుతున్నారు ఈ పథకాలను పటిష్టంగా అమలు జరపడానికి జిల్లా కలెక్టరు శ్రీ కె ఎస్ ఆర్ మూర్తి వివిధ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్నారు.

జిల్లాలో 62హాస్టళ్లు నిర్వహించబడుతున్నాయి వాటిలో 3,688 మంది విద్యార్థులు ఉన్నారు. వాటిలో అదు గిరిజన సంక్షేమ హాస్టళ్ళు, ఐదుబాలికల హాస్టళ్ళతోసహా 51 హాస్టళ్ళు జంటనగరాలలో ఉన్నాయి. ఈ హాస్టళ్ళ నిర్వహణ వ్యవహారాలను కమబద్ధంచేయడానికిఒక్కొక్క జిల్లా అధికారికి ఒక హాస్టల్ చొప్పున కేటాయించారు. దీనివల్ల పరిపాలనా సంబంధమైన సమస్యలు పరిష్కారం కావడం మాత్రమేగాక హాస్టళ్లలో నిబంధనల సంరక్షణ సరిగా జరగడానికి అవకాశం ఏర్పడుతుంది

6వ తరగతినుండి 10వ తరగతివరకు చదివే షెడ్యూలుకులాల విద్యార్థులందరికీ వెనుకబడిన తరగతులకు చెందిన కొందరు విద్యార్థులకూ స్కాలర్‌షిప్పులు మంజూరు చేయడం జరిగింది.

ఎస్.ఎస్.సి. పరీక్షకు హాజరయ్యే షెడ్యూలు కులాల విద్యార్థులందరినీ పరీక్షా దుసుము చెల్లింపునుండి మినహాయించడం జరిగింది. గుర్తింపబడిన పెర్రేటు పాఠశాలలో చదివే షెడ్యూలు కులాల విద్యార్థుల ట్యూషన్ ఫీజును సంక్షేమశాఖ చెల్లిస్తున్నది

హరిజన కాలనీలు

హరిజన గృహవసతి పథకం క్రింద నిర్మించదలపెట్టిన 3547 గృహాలలో 1860 గృహాల నిర్మాణం పూర్తిఅయి హరిజనులకు కేటాయించడం జరిగింది వివిధ నిర్మాణ దశలలోఉన్న 1697 గృహాల నిర్మాణాన్ని పూర్తిచేయడానికి అదనంగా23 లక్షల రూపాయల అవసరమవుతాయి ఈ పథకం ద్వారా తమతోటివారికి కూడా ప్రయోజనం కలిగే విధంగా చేయడానికి అదేవాయిదా మొత్తాలను వెంటవెంట చెల్లించాలని ప్రయోజనం పొందిన వారిని పత్రోదించడం జరుగుతున్నది.

బంజరు భూములు

జిల్లాలోలభించే బంజరు భూములన్నిటినీ 1974 సెప్టెంబరులోపుగాహరిజనులకు యితర భూమిలేని పేదలకు పంపిణీ చేయడానికి తీవ్రమైన కృషి జరుగుతున్నది.

25 మంది మహిళలకు శిక్షణ యివ్వడానికి ఆరు కుట్టుపని కేంద్రాలను ప్రారంభించారు శిక్షణ పూర్తి అయిన తర్వాత యీ మహిళలకు, తమ ఆర్థిక పరిస్థితి మెరుగు పర్చుకోడానికి కుట్టు యంత్రాలను సరఫరా చేస్తారు.

తోళ్ళ పరిశుభ్రత, చర్మకారి వస్తువుల తయారీలో 30 మందికి శిక్షణ ఇవ్వడానికి రాజేంద్రనగర్‌లో ఉత్పత్తి ప్రాతిపదికగల శిక్షణ కేంద్రం నిర్వహించబడుతున్నది శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రతిశిక్షితునికి రు. 100 రూపాయల కొప్పన విలువగల పరికరాలు సరఫరా చేస్తారు.

పాల ప్రాజెక్టు ప్రాంతంలో ఏ ఆదాయ వనరులు లేకుండా నివసిస్తున్న కొందరు షెడ్యూలు కులాలు, వెనుకబడిన తరగతులకు చెందినవారికి ఇతరు 1000 రూపాయల ఖర్చు మించకుండా పాడిపశువులను సరఫరా చేస్తున్నారు. గతసంవత్సరం యీ పథకం క్రింద 34,000 రూపాయలు ఖర్చుచేశారు జిల్లాలో వివిధ సంక్షేమశాఖల కార్యక్రమాలను సమన్వయపరచి పటిష్టంగా అమలు జరుపుతున్న ఫలితంగా ప్రాంతంలో హరిజనులు, యితర బలహీన వర్గాల అభ్యున్నతికి ఎక్కువ దోహదం కలుగుతుందని ఆశించబడుతున్నది.

విద్యున్నరర ధోరణుల ప్రదర్శనను ప్రచారం

సమాచారశాఖ మంత్రుల సమావేశం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 5 పి టి ఐ)

వార్తాపత్రికలు అసలేలేనిబాషలలో గోడపత్రికలు వారంవారంలాని ప్రభుత్వం సరయం గైకొన్నదని సమాచార ప్రసార శాఖల మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ రాష్ట్ర సమాచారశాఖ మంత్రుల సమావేశంలో మాటాడుతూ పకటించారు.

దేశంలో విద్యున్నరర ధోరణులను అంతమొందించడానికి విస్తృత ప్రచార సాధనాలద్వారా గట్టిగా ప్రచారోద్యమం సాగించాలని సమాచార మంత్రుల సమావేశం నిర్ణయించింది

అక్షరాస్యత, దారిద్ర్యత్వాలను పతిపుచేయడానికి ప్రజాభిప్రాయాన్ని నిర్మించడం, దేశాభివృద్ధి గురించి ప్రస్తుత ఇబ్బందులు నష్టగమ్యం చేయడానికి దేశానికిగల శక్తి స్తోమతలను ప్రజాబాహుళ్యానికి విశదపరచడం మొదలైన ప్రచార విషయాలకు ప్రాధాన్యమివ్వాలని సమావేశం సిఫార్సు చేసింది.

11వ తేదీన ఆహార సమస్యపై ప్రదర్శన

వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ నిర్ణయం

విజయవాడ, ఆగస్టు 5

రూపాయి విలువ ఎన్నడూలేని విధంగా పడిపోయింది దానికి తోడు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలంటు తున్నాయి. యేడాదికి మూడు నాలుగు నెలలకంటె ఎక్కువ రోజులు వ్యవసాయ కార్మికులకు పని దొరకడంలేదు. దీనిఫలితంగా గ్రామీణ పేదలు ఆర్థికంగా జీవనం గడపవలసిన దుర్భరపరిస్థితి వాటిల్లింది. యీ దైన్య స్థితినుండి బయట పడాలంటే అధికధరలకు సరసనగాను, ఆహారవస్తువులనుతొక్కలేట్టకు సరఫరా చేయాలని డిమాండు చేస్తూ తీవ్రతర ఉద్యమం సాగించాలని అందుకు పాథమిక రూపంగా ఈనెల 11వ తేదీన పదర్శనలు జరపాలని ఆంధ్ర పదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గసమావేశం పిలుపు ఇచ్చింది

ఈ సమావేశం శ్రీ కొరటాల సత్యనారాయణగార అధ్యక్షతన జరిగింది

నాట్లు కోతలతరుణంలో సాధించుకున్న కూలిరేట్లను ఆసీజన్లలో మాత్రమే కాకుండా సాధారణ పని దినాలలో కూడా నిలబెట్టుకోవాలని, వ్యవసాయ కార్మికులు మాత్రమే స్వంత కేంద్రాలలో తప్ప మిగతా ప్రాంతాలలో ధాన్యరూపంలోనే కూలి సాధించుకోవాలని, రోజుకు 6 కేజీల ధాన్యం లేక ఐదు కేజీల గట్టిధాన్యం కనీస కూలిగా సాధించుకోవాలని, ఇలా ధాన్యరూపంలో సాధించుకో వీలులేని వ్యాపార పంటలు పండే ప్రాంతాలలో అందుకు సమానంగా డబ్బురూపంలో సాధించుకోవాలని సమావేశం నిర్ణయించింది.

బస్సుఢీకొన్న ఫలితంగా ఒకని మరణం

సూర్యాపేట, ఆగస్టు 5

జనగామనుండి నార్కట్‌పల్లికి వెళుతున్న ఒక ఆర్.టి.సి. బస్సు ఢీకొన్న ఫలితంగా రోడ్డు దాటుతున్న ఒక వ్యక్తి మరణించాడు బస్సు డ్రైవరును నిర్బంధించినట్లు సూర్యాపేటలోని డి ప్యూటి పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ బి. తిరుపతి రెడ్డి తెలియ జేశారు.

సరదాకుపోతే కత్తిపోట్లు

ఫతేబాద్, ఆగస్టు 5 (పి టి ఐ.

కాలేజీలో కొత్తవిద్యార్థులను పాత విద్యార్థులు వేధింపచరం జరుగుతూ ఉంటుంది. కాని కొన్నిసందర్భాలలో ఇది పమాదానికి దారితీసుందని నిన్నభారతీయ గనుల పాఠశాలలో జరిగిన సంఘటనవల్ల స్పష్టమైంది.

హోస్టల్ గదిలోఉన్న ఒకకొత్త విద్యార్థి తెల్పిన పాటను ఎడిపించాలని యత్నించిన పాతవిద్యార్థిని కత్తితో పొడిచినట్లు పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు.

బలం, శక్తిని పొంది జీవితం ఆనందంగా గడపండి!

బలం శక్తిని తిరిగి పొందుటకు 80 సంవత్సరాలు పరిశోధించి తయారు చేసిన యునాని రాచబల్ మందులు

జవహరిన్ :- అన్ని వయస్సులవారు తగిన బలం, శక్తితో యవ్వనవంతులగుదురు

5 రోజులకు : రు 30.00

పూర్తి కోర్సు రు 150

ఇంతా మీ శరీర ఆరోగ్యానికి పటిష్టకాలం అయినాక మందులు. అన్ని రకాల బలహీనతలను పోగొట్టగలవు ధైరి మిషీ, మరియు లెత్ అంబారి (యునాని మందుల తయారీలో పాటిలేని గ్రేటం

అడ్వాన్స్ పై ఇతర ప్రాంతాలకు సరఫరా చేయబడును

సం పదింపు వేళలు ఉదయం 10. నుండి రాత్రి 8 గంటలవరకు (అదివారంతోసహా)

బైతుష్ షిఫా యూనాని

ట్రూప్ బజార్ హైదరాబాదు ఫోను: 44295

కంటోన్మెంట్ భూములను ప్రజావసరాలకు ఇవ్వాలని మంత్రి ధారియా సూచన

పూనా, ఆగస్టు 5 (పి టి ఐ)

1924 సంవత్సరంనాటి కంటోన్మెంటు శాసనాన్ని కూలంకషంగా సవరించాలని దక్షిణమండలం కంటోన్మెంటుబోర్డు అధికారుల సమావేశం కోరినది. కంటోన్మెంటు బోర్డు అధికారులు రెండురోజుల సమావేశం నిన్న ఇక్కడ సమాప్తమైనది

అప్పుడు అమలులోఉన్న కంటోన్మెంటు తత్వం బ్రిటిష్‌పాలనలోనుండి వారసత్వంగా లభించిన శాసనమని సమావేశం అభివర్ణించినది.

రెండవరోజు సమావేశంలో కేంద్ర ప్రజారోగ్యశాఖ సహాయమంత్రి శ్రీ మోహన్ ధారియా ప్రసంగిస్తూ, దేశంలోని మొత్తం 63 కంటోన్మెంటులను ప్రజా స్వామ్య పాలన కిందకు కొనిరావాలని సూచించారు దేశం మొత్తంమీద కంటోన్మెంటు ప్రాంతాలలో సుమారు ఇరవైలక్షల జనభాఉన్నది.

కంటోన్మెంటులను పునర్వ్యవస్థీకరించాలనీ, సైనిక అవసరాలకుపోను మిగిలిన స్థలాలను ప్రజల ఉపయోగానికి విడుదల చెయ్యాలని శ్రీ ధారియా అన్నారు.

ప్రస్తుత చట్టానికి వ్యతిరేకంగా పెరిగిస్తున్న పోరాటానికి తన పూర్తి మద్దతుపై శ్రీ ధారియా హామీ ఇచ్చారు

దక్షిణ మండలంలోని తొమ్మిది కంటోన్మెంటుబోర్డుల నుండి నలభై మంది ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు

సుదర్శన్ లిఖిత పుస్తకాల ఆవిష్కరణ

హైదరాబాదు, ఆగస్టు 5

నిన్న గోలీపురా సారస్వతఅకాడమీలో జరిగిన హైదరాబాదు పౌరసంఘం రచయితల సంఘం ఆగస్టుమాసం సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన శ్రీ ఏటుకూరు ప్రసాద్ తమసందేశాన్ని సూక్ష్మ విమర్శ సానుభూతితో కూడుకుని ప్రయోజనకారిగ ఉండాలన్నారు

శ్రీ జి మాధవరావు రాసిన "నాకథలు" సుదర్శన్ వ్రాసిన యువ రచయితల యేడిజి "అర్జిస్తులయేడిజి" "ఈ కథ ఆ పోయింది" మరి పదవులొస్తున్నాయి" "నష్టజాలు" అనే అరు లిఖిత పుస్తకాలను శ్రీ ఏటుకూరు ప్రసాద్ ఆవిష్కరించారు.

సామయిక చర్చాగోష్ఠిలో శ్రీయుతులు ఆర్. వి రామారావు ఎన్ వి సత్యనారాయణ, ఆర్. ఆనందబాబు, పోతనురేంద్ర రెడ్డి, సి. మాధవరావు, ఏటుకూరు ప్రసాద్, సురేశ్‌బాబు, జె పకాశ్ మున్నగువారు పాల్గొన్నారు సంస్థలు" అన్న అంశంపై శ్రీ సత్యనారాయణ ప్రసంగించారు.

సుదర్శన్ వ్రాసిన "రాత్రిగీతాలు" (లిఖిత పుస్తకం)పై చర్చలో శ్రీయుతులు పోతనురేంద్ర రెడ్డి, రావి ఆనందబాబు, ఎన్ వి సత్యనారాయణ, ఆర్. వి రామారావు పాల్గొన్నారు.

చెరకు కనీసధర పెంచాలని అభ్యర్థన

ముఖ్యమంత్రికి రైతుల విజ్ఞాపన పత్రం

హైదరాబాద్, ఆగస్టు 5 (పి టి ఐ)

రాష్ట్ర చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావును నిన్న కలుసుకొని 1974-75 సంవత్సరానికి చెరుకు కనీస ధర టన్ను ఒక్కంటికి 160 రూపాయలు అమలయేలా రాష్ట్ర ప్రభుత్వం తన సుప్రయత్నాలన్ని వినియోగించాలని కోరారు

సెప్టెంబర్ మొదటి వారంలో విజయవాడలో జరుగనున్న ఈ సంఘ సమావేశంలో చెరుకు ఉత్పత్తిదారుల సమస్యలు తర్చిపోతారు. ఈ సమావేశాన్ని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ వి. పి మౌర్యా ప్రారంభిస్తారని సంఘ కార్యదర్శి ఎం. రావలాచారి తెలియజేశారు.

ఋణంలో తయారయే ఖీ

వార్ధత్తంగ్, ఆగస్టు 5 (పి టి ఐ)

ఐదవ పంచవర్షాల పరిశోధన తర్వాత [illegible] తయారయ్యే ఖీ ఋణపెట్టబడ్డ కుర్సియాంగ్‌కు చెందిన గేటు ఖ్రాప్సీ అనే అడ్వొకేట్ వగైరా పెట్టారు.

ఫాన్సీన విన్న ఈ టిని సిద్ధపరచి చూపించారు. మంచి టీ మసాలాలతో సామాన్యమైన టీ అని మూడు రకాల టీని ఆయన శుద్ధపరచారు. పాలు, చక్కెర కలుపుకుని త్రాగవచ్చు.

ఈ టీ తయారీలో రసాయనిక ప్రక్రియ ఏదీ ఉపయోగించలేదు గనుక ఇది ఆరోగ్యానికి ఎటువంటి చెడు ప్రభావం చేయదని ఆయన అన్నారు. దీనిపేటెంట్ కోసం ఆయన దరఖాస్తు పెట్టుకున్నారు.

ఆక్షన్ నోటీసు

ఒక పాత ల్యాండ్ రోవర్ APX 1979 దీపు బండి, రాష్ట్ర వ్యవసాయాధికారికి చెందినది. 18-9-1974 తేదీ రోజున మధ్యాహ్నము 8.00 గంటలకు ఈ కింద నుదహరింపబడిన స్థలము నందు వేలము చేయబడును దీనికి సంబంధించిన వివరములు కూడా అదేఆఫీసుయొక్క నోటీసు బోర్డుపై చూడవచ్చును.

"తేలా వ్యవసాయ డవ్యూటీడైరెక్టరు ఆఫీసు తల్లా పరిపతు బిల్డింగు ఆవరణలో

హోమాజిగూడ, ఖైరతాబాదు,
హైదరాబాదు-500004

(DIPR 418/74)

జ్యోతిషం,మంత్రశాస్త్రం

ద్వారా రోగముల సరిచేయబడును మీ భవిష్యత్తు జ్యోతిషం ద్వారా సరిగా చెప్పబడును. వ్యాపారం ఇష్టాలు తొలగిపోవుటకు ప్రేమ వివాహాలకు మంత్రతంత్రాలకు ఉద్యోగ ప్రమోషన్ పిల్లలు మొదలగు వారికి సరైన సలహా పొందండి త్రిలకు ఫస్టుక వసతులు వేళలు ఉ 8.00 నుండి 12.00వరకు 4.00 నుండి 8.00 గంటవరకు సంప్రదించండి

ఆర్. శర్వేశ్వరా

బాంబు రిలీఫ్ సర్వీస్ పక్క హైదరాబాద్
ఫోన్ 68497

(Sunil & Sons)

ఆర్థిక సమస్యయే నేడు ప్రధాన కథావస్తువు

టి. జానకీరాణి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 5

జీవిత బీమా ఉద్యోగుల తెలుగు సాహితీ సమితి పక్షమ వార్షికోత్సవం సందర్భంలో ఏర్పాటయిన సభలో "తెలుగు కథ"ను గూర్చి శ్రీమతి తురిగా జానకీరాణి శ్రీ పోరంకి దక్షిణామూర్తి ఉపన్యసించారు జీవిత బీమా సంస్థ రీజనల్ మేనేజరు శ్రీ కె వి వై శాస్త్రి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీమతి తురిగా జానకీరాణి తమ ఉపన్యాసంలో ఈనాడు ఆర్థిక సమస్య మానవుని ప్రధాన సమస్య అయి దాని సాహిత్యంలోనుకను పాధాన్యతతగ్గిపోతూందనీ, ఈనాడు అందరూ జీవితానికి కావలసిన సామగ్రి సమకూర్చుకోవడంలో నిమగ్నమై దాన్ని అనుభవించే తీరికే లేకుండా ఉన్నారనీ అన్నారు ఆనాడుసాహిత్యంలో ఒక్క మాటలో చెప్పిన సత్యం ఈనాడు వంద మాటలో చెప్పేగాని దాని విలువ తూగడం లేదనీ డబ్బు సంపాదనలో మానవత లోపించి స్పర్థలు పెరుగుతున్నాయనీ ఆమె వివరించారు

శ్రీ పోరంకి దక్షిణామూర్తి పవంగిసూ పూర్వకవుల పద్యాలు మనలో జీర్ణించుకొనిపోయి మనకు ఒక్క సారి మాందర్శకాలవుతున్నాయనీ ప్రజలభాషలో పాఠ్యగ్రంథాలు సేతం ఇప్పుడు వస్తున్నాయనీ చెప్పారు గాంధీజి వారుక భాషాభేదాల సాహిత్యాభిలాషలకు ఉండరాదని చెప్పారు విశేషలింగం, గురజాడ చలం, బుచ్చిబాబుల సాహిత్య పక్రియలను ఆయన వివరించారు కథా రచయితల సాధక బాధకాలను ఆయన సోదాహరణంగా వివరించారు

శ్రీ జి వి కృష్ణమూర్తి పరిచయంతో మొదలైన సభ శ్రీ మోహనరావు వందన సమర్పణతో ముగిసింది.

దుర్గాదేవి ఏడుగుడుల కమిటీ ఎన్నికలు

సికిందరాబాద్, ఆగస్టు 5

లోయిన్‌పల్లి, కంసరిబజారు, పెద్ద తోకట్ట, చిన్నతోకట్ట, బిడన్ పురా, సంజీవయ్యనగర్ ప్రజలు సమావేశమై "దుర్గామాత ఏడుగుడుల సంఘం" అనే పేరుతో ఒక కమిటీని ఎన్నుకున్నారు

శ్రీ బంటుబాలయ్య అధ్యక్షులు, శ్రీ వి నీలయ్యఉపాధ్యక్షులు శ్రీ జి పి. ఎలస్వామి ప్రధాన కార్యదర్శి, శ్రీ టి పార్థసారథి సయుక్త కార్యదర్శి, శ్రీ రామరెడ్డి కోశాధికారి

సుదర్శన్ లిఖిత పుస్తకాల ఆవిష్కరణ

హైదరాబాదు, ఆగస్టు 5

నిన్న గోలీపురా సారస్వతఅకాడమీలో జరిగిన హైదరాబాదు పౌరసంఘం రచయితల సంఘం ఆగస్టుమాసం సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన శ్రీ ఏటుకూరు ప్రసాద్ తమసందేశాన్ని సూక్ష్మ విమర్శ సానుభూతితో కూడుకుని ప్రయోజనకారిగ ఉండాలన్నారు

శ్రీ జి మాధవరావు రాసిన "నాకథలు" సుదర్శన్ వ్రాసిన యువ రచయితల యేడిజి "అర్జిస్తులయేడిజి" "ఈ కథ ఆ పోయింది" మరి పదవులొస్తున్నాయి" "నష్టజాలు" అనే అరు లిఖిత పుస్తకాలను శ్రీ ఏటుకూరు ప్రసాద్ ఆవిష్కరించారు.

సామయిక చర్చాగోష్ఠిలో శ్రీయుతులు ఆర్. వి రామారావు ఎన్ వి సత్యనారాయణ, ఆర్. ఆనందబాబు, పోతనురేంద్ర రెడ్డి, సి. మాధవరావు, ఏటుకూరు ప్రసాద్, సురేశ్‌బాబు, జె పకాశ్ మున్నగువారు పాల్గొన్నారు సంస్థలు" అన్న అంశంపై శ్రీ సత్యనారాయణ ప్రసంగించారు.

సుదర్శన్ వ్రాసిన "రాత్రిగీతాలు" (లిఖిత పుస్తకం)పై చర్చలో శ్రీయుతులు పోతనురేంద్ర రెడ్డి, రావి ఆనందబాబు, ఎన్ వి సత్యనారాయణ, ఆర్. వి రామారావు పాల్గొన్నారు.

ప్రభుత్వం సేకరించిన రుణం ఈనెల 26న తిరిగిచెల్లించే ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 5

నాలుగున్నరశాతం వడీపై పన్నెండేళ్ళకిందం రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన రుణాన్ని ఈనెల 25వ తేదీన తిరిగిస్తారు ఈ రుణానికి 26వ తేదీవరకు వడ్డీ లభిస్తుంది.

ప్రభుత్వం మళ్ళీ రుణం సేకరిస్తుందనీ, ఇందుకు సంబంధించిన ప్రకటనకూడా త్వరలో వెలువడుతుందనీ, ఇంతకుముందు రుణంలో పెట్టుబడిపెట్టిన వారు అప్పుడు మళ్ళీ ప్రభుత్వం సేకరించే రుణంలో పెట్టుబడి పెట్టదలచుకొంటే పాత రుణాలను బదలాయించడానికి అవకాశం ఉంటుంది డబ్బు తీసుకోదలచుకొంటే నగదు చెల్లిస్తారు. ఐతే 27వ తేదీన కాకుండా ఆ తరువాత ఎప్పుడైనా రుణమొత్తం వాపసు తీసుకోదలచుకొన్నవారికి. 25వ తేదీ తరువాత కాలవధికిగాను వడ్డీరాదు.

పాత్యాంశంగా జాతీయ ఉద్యమ చరిత్ర

న్యూఢిల్లీ, ఆగస్టు 5

జాతీయోద్యమ చరిత్రను పాఠ్యపుస్తకాలలో సమర్థంగా అంశంగా చేర్చాలని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ కోరినదని విద్యాశాఖ ఉపమంత్రి డి పి యాదవ్ నేడు లోక్‌సభలో చెప్పారు. ఆ విషయం పరిశీలనలో ఉన్నదని అన్నారు.

రాష్ట్రపతి ఉత్సవ విగ్రహం నారాదని త్రిదిబ్ ఉద్ఘాటన

నేటి పరిపాలనపట్ల ప్రజల నిరసనకు తన అభ్యర్థిత్వం ప్రతీకమని వివరణ

కలకత్తా, ఆగస్టు 5 (పి టి ఐ)

రాజ్యాంగం అమలు సవ్యమైన రీతిలో పరిపాలన జరిగేట్టు చూడవలసిన బాధ్యత రాష్ట్రపతిపై కలదని రాష్ట్రపతి పదవికి పతిపక్షాల అభ్యర్థి శ్రీ త్రిదిబ్ చౌధరీ నిన్న ఇక్కడ అన్నారు

ఈ మధ్యకాలంలో అధికారపార్టీ రాష్ట్రపతిని అప్రధానమైన ఏవోకొన్ని లాంఛనప్రాయమైన పనులు చేసుకొనే ఉత్సవ విగ్రహంగా తయారుచేసి పెట్టిందని శ్రీ చౌధరీ అన్నారు

కాంగ్రెస్ సభ్యుల సమర్థనను కోరగలరా అని ప్రశ్నించగా పార్టీ నిర్దేశించితే రావాలని అడగడం తన పక్షపాతులకు లంగరంగా భావిస్తానని సకిమ మార్గంలో ఆలోచించే దేశవాసులందరూ తాను పరాజయమనుకొంటున్న ఆదర్శం కోసం వోటు చేయగలరనే విశ్వాసం కలిగిస్తున్నానని ఆయన అన్నారు

పతిపక్షాల సమావేశంలో శ్రీ జ్యోతిర్మయిబాసు సి పి. ఐ శ్రీ జతిన్ చక్రవర్తి ఆర్ ఎస్ పి శ్రీ లోక్ మోహన్ ఫార్వర్డ్ బ్లాక్ మిత్రా (ఎస్. పి) కూడా పాల్గొన్నారు.

తాను కేవలం పతిపక్షాలు మా తమే బరపరుస్తున్న అభ్యర్థిని పోయానని చెబుతూ ఆర్థిక రంగంలో ఇదమిత్థం కన్పడలేనంతటి సంక్షోభమేర్పడిన ఈ రోజులో రానున్న రాష్ట్రపతి ఎన్నికపై జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం రూపొందవలసిందని ఆయన అన్నారు అట్టి ఏకాభిప్రాయం రూపొందకపోవడానికి ప్రతిపక్షాలు మాత్రం కారణంకాదని శ్రీ చౌధరి అన్నారు

శ్రీ చౌధరి పతిపక్షాలవి పూర్వయోగాపల అనేకసార్లు "రాష్ట్రపతి ప్రజాస్వామిక అధికారులు హక్కులకు సంరక్షకుడు"అని పత్యేకించి నొక్కి చెప్పారు

భారత రిపబ్లిక్ అధ్యక్షుడు బిబన్‌లో మాదిరి నామమాత్రపు అధినాయక పతిక కాదని రాజ్యాంగ రక్షకుడని ఆయన అన్నారు

పోదింగులో పాల్గొనరాదని సి పి ఐ చేస్తున్న నిర్ణయంగురించి వ్యాఖ్యానించమని కోరగా ప్రతి పార్టీకి అవకాశాలు అవసరాలు అంటూఉంటాయనీ వాటిని బట్టి నిర్ణయాలు తీసుకొంటూఉంటారని ఆయన అన్నారు

మితవాద శక్తులు విలవిలలాడిపోవడానికి కారణం చెప్పి సి. పి. ఐ తన అభ్యర్థిత్వాన్ని త్రోసిపుచ్చడం తాను మితవాదం నేతలతో పడిపోయినట్టు సమాధానం చేయడం వాస్తవాలకు విరుద్ధమైనదనుకుంటే దృక్పథం అని ఆయన అన్నారు

పతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా తన పేరు నిర్ణయించిన సమావేశంలో అనగా అంతకు 28 నాటి పతిపక్షాల సమావేశంలో సి పి ఐ ప్రతినిధులు ఉన్నారని అప్పుడు తన అభ్యర్థిత్వానికి వారు వ్యతిరేకత చెప్పలేదని శ్రీ చౌధరీ అన్నారు.

కాంగ్రెస్ సభ్యుల సమర్థనను కోరగలరా అని ప్రశ్నించగా పార్టీ నిర్దేశించితే రావాలని అడగడం తన పక్షపాతులకు లంగరంగా భావిస్తానని సకిమ మార్గంలో ఆలోచించే దేశవాసులందరూ తాను పరాజయమనుకొంటున్న ఆదర్శం కోసం వోటు చేయగలరనే విశ్వాసం కలిగిస్తున్నానని ఆయన అన్నారు

పతిపక్షాల సమావేశంలో శ్రీ జ్యోతిర్మయిబాసు సి పి. ఐ శ్రీ జతిన్ చక్రవర్తి ఆర్ ఎస్ పి శ్రీ లోక్ మోహన్ ఫార్వర్డ్ బ్లాక్ మిత్రా (ఎస్. పి) కూడా పాల్గొన్నారు.

స్లిప్‌పద్ధతికి సమ్మతి నేనన్న లాకౌట్ తొలగింపు

ఎయిర్ ఇండియా పైలట్ల వివాదంపై లోక్‌సభలో మంత్రి రాజ్‌బహదూర్ విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (పి టి ఐ)

సమ్మెచేస్తున్న ఎయిర్ ఇండియా పైలట్లు స్లిప్ పద్ధతికి అంగీకరిస్తే వారి విషయంలో లాకౌట్ తొలగించడం జరుగుతుందని వినోదయాత్రా సౌకర్యాలు, పౌరవిమాన యానశాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నేడు లోక్‌సభలో స్పష్టంగా పకటించారు

ఎయిర్ ఇండియా పైలట్ సమ్మెలాకౌట్ పై సావధాన తీర్మానానికి సమాధానంగా మంత్రి ప్రకటనచేస్తూ పై విధంగా చెప్పారు

ఎయిర్ ఇండియా నిర్వాహణలో పొదుపు చర్యలకు తాము వ్యతిరేకంకాదని ఒక పైపు పకటిస్తూ, స్లిప్ పద్ధతిపట్ల జాతీయపైలట్ల గిల్డ్ అవలంబించిన వైఖరి ఎంతమాత్రమూ సమర్థనీయం కాదని శ్రీ రాజ్‌బహదూర్ అన్నారు.

పైలట్లకు సంబంధించినంతవరకు లాకౌట్ పకటించడంలో ఎయిర్ ఇండియా యాజమాన్యం చర్యకు మంత్రి సమర్థించారు మన పైలట్లు విదేశీ పైలట్లలో ఎవ్వరికీ తీసిపోరనే విషయం గర్వకారణమని ఆయన అన్నారు.

ఎయిర్ ఇండియా యాజమాన్యంతో మధ్యవర్తి విధానానికి స్వస్తిచెప్పి స్లిప్‌పద్ధతి అమలుకు అవకాశం ఇవ్వాలని పైలట్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. స్లిప్‌పద్ధతి అమలు వల్ల చిక్కులు, ఇబ్బందులు ఏర్పడినట్లయితే, వాటిని తొలగించడానికిగాను సంప్రతింపులు జరుపడానికి యాజమాన్యం ఎప్పుడూ సిద్ధమేనని మంత్రి చెప్పారు.

సావధాన తీర్మానాన్ని ప్రతిపాదించిన వారిలో ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు, పైలట్ల బాధ్యతారహిత చర్యను ఎదుర్కోవడానికి యాజమాన్యం అవలంబిస్తున్న దృఢవైఖరిని సమర్థించగా, సి పి ఐ సభ్యుడు శ్రీ ఎస్. ఎమ్ బెనర్జీ లాకౌట్‌ను విమర్శించారు.

పైలట్లలో కొందరు విదేశాలలో ఉండడమనే సదుపాయాన్ని కోల్పోరాదనే భావంతో స్లిప్ పద్ధతిని వ్యతిరేకిస్తున్నారని మంత్రి సూచనప్రాయంగా చెప్పారు సిబ్బందికి డ్యూటీలనిరయించడంపూర్తి యాజమాన్యానికికల అధికారమే అయినప్పటికీ, ఈ విషయంపై పైలట్ల సంఘాలతో సంప్రతించడానికి యాజమాన్యం చేసిన ప్రయత్నాలు ఫలించలేదని ఆయనచెప్పారు

సాంఘిక వివక్షతల నిర్మూలన

రాష్ట్రపతి సూచన

జోధపూర్, (రాజస్థాన్) ఆగస్టు 5

సహేతుకంకాని కులం రంగు, జాతి ప్రాతిపదికపై మనిషి మనిషి మధ్య వివక్షతను చూపే వారిని చట్టప్రకారం శిక్షించాలని రాష్ట్రపతి వి వి గిరి సూచించారు.

వెనుకబడిన ఈ సాంతంలో హరిజన కాలనీని సందర్శించిన అనంతరం ఒక సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ అస్పృశ్యతను ఖండించారు. దీనిని మనం నిర్మూలించకపోతే మన జాతీయత్వాన్ని గురించి మనకు గర్వించదగినదేదీ లేదని మనుషులు స్పష్టంచిన ఈ కులం, రంగు అంతరాలనుని నిర్మూలించాలని, హరిజనులను ఇతరులతో సమానమైన పౌరులుగా పరిగణించాలని రాష్ట్రపతి కోరారు.

35సం॥ అనుభవం
పరిపజలము బుద్ధరు పేజకుల్లు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రత్న అండ్ కో అనుమతి
గౌరిగూడ నియ బస్ డిపో ఎదుట, రామమందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆంధ్ర
ఆఫీసు ఫోన్: 42870 ఇంటి ఫోన్: 98544

కొత్త డిజైను అలంకరణాలు

22 క్యారట్ బంగారం
అమ్మకం, కొనుగోలు, అరువు

సూరజ్ ఖాన్ అండ్ కంపెనీ

గుల్జార్ హౌజ్, హైదరాబాద్
టెలిఫోన్ ఫోన్ 42714

గణేష్ అండ్ కంపెనీ

అబిడ్స్ రోడ్ హైదరాబాద్
ఫోన్: 92661

నోటీసు

ఇందుమూలమున తెలియ పరచునదేమనగా స్వకీయ నిర్వాణ సహకార సంఘములు కరీంనగరము సంఘసభ్యులకుసంఘము తరఫున పట్టుదేసి అమ్మకమునకై సర్వే నెం. 2లో 1 చెరువు రాజిగాడు 2 నక్కలక్ష్మడు 3 గాలి రాజిగాడు సర్వేనెం. 1492లో లాలజీ పటేలు మరియు సర్వే నెంబరు 1496 జనూల్ హుస్సేన్ పహారుతో మరియు జనూల్ హుసేన్ పహారుతో మరియితరులు వివాసము కరీంనగరము గల్ల భూములు అరీదు చేయుటకై నిశ్చయించినారు కావున ఈ భూములపై ఎవరికైనా ఏలాంటి అధికారములు, అభ్యంతరములు ఉన్నచో ఈ దిగువ అడ్రసుకు 15 దినములలోపు తెలియపరచవలయును లేనిచో ఏమియు అభ్యంతరములు లేవనితలంచి, రిజిష్టర్ చేయించుకొనబడునని తెలియ పరచుచున్నాము

బొమ్మ వెంకటేశ్వర్
ఎడ్వకేటు, కరీంనగరము

(R-6521)

ఉబ్బసమునకు మూలిక

రాజస్థాన్‌కు చెందిన రాజకీయ మరియు సాంఘిక నాయకుడగు శ్రీ శంభునాథ్ మనుమడు శ్రీ కేశవ మోహన్‌లాల్ దీ ఉబ్బస విరుగుడు మూలికలు పేదవారికి ఇవ్వబడుచున్నవి. ఈ మూలిక శ్రీ శంభునాథ్ గారికి ఒక సన్యాసిచే ఇవ్వబడినదనీ మరియు 40 సంవత్సరాలకు పైగా వారి చేతనిత్యంగా ఇవ్వబడినదనీ వారి నిస్వార్థమైన సేవకు పతిఫలం పెన్షన్‌కూడా యిచ్చి యున్నది వారు యీ సేవను తన మనుమునకు అప్పగించి సన్యాసాశ్రమాన్ని స్వీకరించారు పస్తుతం యీ కార్యక్రమాన్ని వారి మనుమడు కొనసాగిస్తూ ఈ సత్కార్యమునకై ధనికుల సహకారమును కోరుచున్నారు దీర్ఘకాలపు గాసులలో ఉబ్బసంతో బాధపడు పేక్కుమంది ఈ మూలికతో మూడు డోసులు పుచ్చుకుని తమ వ్యాధిని నివారించుకొన్నారు వ్యాధిగ్రస్తులు ఈ మూలికకై ఇంగ్లీషులో వీరికి వ్రాయండి

శ్రీ కేశవ మోహన్‌లాల్
5 హరిలాల్‌దాస్ లేన్
బారాబజార్ పార్క్: కెను
కలకత్తా-6 ఇండియా

సవరణ

తేది 2-8-1974నాటి "ఆంధ్రభూమి" దినపత్రికలో పచురింపబడిన మా కార్యాలయపు టెండరు నోటీసు నెం 980/74 పేరు దస్కు తేది 28.7.1974లో మరియు టెండర్ల గడువు తేదీ మార్పు గమనింపగలరు

"3.8.1974 కు బదులుగా 7.8.1974 సాయంత్రము 3.00 గంటలవరకు ఈ కింద పేర్కొన్న అడ్రస్‌లో జమచేసిన టెండర్లు మాత్రం దాఖలు చేసి టెండరు షెడ్యూళ్ళు పొందవలెను

847 — Deposits of Local Funds Panchayathi Raj Body Funds P.S. Fund Devarkonda

రేటు 1,00 ఒక్కటి కాపీకు ఇవ్వరు పేపరుతో పిన్‌లేసి సప్లయిచేయుటకు మరియు ఇవ్వరు పేపరులేకుండా పిన్ లేసి సప్లయి చేయుటకు టెండరులో వీరు స్పష్టంగా తెల్పవలెను

షెడ్యూళ్ళుపొందిన వారే టెండరు యిచ్చుటకు అర్హులు ఇట్టి పారములు పుస్తకములు అర్థరుపొందిన ఒకవారము దినములలోగా సప్లయి చేయగలవారే టెండరు యిచ్చుటకు అర్హతగలవారు. ఇందుకు భిన్నముగా ఎవ్వబడిన టెండరులపై పొందిన అర్హరు రద్దుచేయబడును. మరియు అందుకు పూర్తిబాధ్యత టెండరుదారుదే యగును

మిగతా వివరములలో ఏటి హామ్యులేదు

బ్లాకు అభివృద్ధి అధికారి
దేవరకొండ

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ (పబ్లిక్ రిలేషన్స్ సెక్షన్)

హైదరాబాదు-500 001.

నెం. 6615/పి 3/పి.ఆర్.ఎస్/74/189
తేది: 3-8-1974

టెండర్ ప్రకటన

18-8-1974 వ తేదీ నుండి 31-8-1976 వ తేదీవరకు గడువు పుట్టు హైదరాబాదు నగరంలోగల మున్సిపల్ లైబ్రరీలు మరియు రీడింగ్ రూమ్‌లకు వారపత్రికలు మరియు పీరియాడికల్స్‌ను సరఫరాచేయుటకు నగరంలోని వార్తాపత్రికల ఏజంట్లనుండి స్పెషల్ ఆఫీసర్, హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు సీలువేయబడిన టెండరు ఆహ్వానింపబడుచున్నది

టెండరువేయు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పేరు సేల్ ఆర్డర్ ఎక్కడ హైదరాబాదు సిటీ బ్రాంచి పరగడలో బ్యాంక్ మున్సిపల్ వారి పేరు డిపాజిట్ రు 500/- రూపాయలు పెట్టుకుని రసీదును ఇతపర్చి పంపాలి ఈ పెట్టెం తిరస్కరించబడును

పేపర్లను నగరంలో వివిధ ప్రాంతాలలోగల మున్సిపల్ లైబ్రరీలు మరియు రీడింగ్ రూమ్‌లకు వారిలోగా తీసుకొని 8.00 గంటల లోపు సరఫరాచేయుచూ వార్తాపత్రికల మరియు పీరియాడికల్స్ జాబితా మరియు ఇతర సమాచారాన్ని పనిచేయు ఏరోజునా కార్యాలయపు నోటీసు పబ్లిక్ రిలేషన్స్ సెక్షన్‌నుండి పొందవచ్చును.

టెండరు స్వీకరించే అంతిమ తేది 12.8.74 మధ్యాహ్నం 2.00 గంటలు మరియు టెండరు అదేరోజున సాయంత్రం 4.00 గంటలకు టెండరు తెరిచే సమయంలో హాజరయ్యే టెండరర్ల సమక్షంలో పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరుచే తెరువబడును.

తక్కువ టెండర్లను లేదా పాక్షికంగా టెండర్లను అంగీకరించుటకు స్పెషల్ ఆఫీసర్, ఎం. సి హెచ్ కు హక్కుగలదు.

స్పెషల్ ఆఫీసరు తరపున
హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్

మెదక్‌లో వర్షాలు లేక ఎండిపోతున్న పైరు

సంగారెడ్డి, ఆగస్టు 5

వర్షాలు లేకపోవడంవల్ల మెదక్ జిల్లాలో పెరుగనేసే పనులు దెబ్బతిన్నాయి.

మెదక్ జిల్లాలో సాధారణంగా సగటున 925 మిలిమీటర్ల వర్షం పడుతుంది ఐతే జూన్ జూలై నెలలో వర్షపాతం 256 మిల్లిమీటరు మాత్రమే కావడంవల్ల పొలంపనులు సరిగా మొదలు కాలేదు.

మెదక్ జిల్లాలో కాలువ నీటి సౌకర్యం 11 నెల ఎకరాలకు మాత్రమే ఉంది

జూన్‌లో వానలు లేకపోవడంవల్ల నాట్లు నష్టపోయి ఎండిపోయాయి. నల్లరేగడి నేలల్లో వేసిన జొన్న, మొక్కజొన్న, పత్తి మొదలైన పంటలు ఒకమోస్తరుగా ఉన్నప్పటికీ చెల్కనేలల్లోమట్టిపు ఎండిపోతున్నాయి

రెవిన్యూశాఖ నష్టపోయిన శ్రీ ఎన్ కిసిస్టా ఇటీవల సంగారెడ్డి, జోగిపేట నర్సాపూర్, మెదక్, గజ్వేల్, సిద్దిపేట తాలూకాలలో పర్యటించారు. కలెక్టర్ శ్రీ మహమూద్ అలీ కూడా ఆయన వెంట ఉన్నారు

మరి పరగ. హద్నూర్‌లో పేదలకు భూములు ఇచ్చి కొత్తగా సేద్యం చేయించడానికి ఉద్దేశించిన పథకాన్ని కూడా జోర్డ నష్టపోయిన తనిఖీ చేసారు.

సాంఘిక వివక్షతల నిర్మూలన

రాష్ట్రపతి సూచన

జోధపూర్, (రాజస్థాన్) ఆగస్టు 5

సహేతుకంకాని కులం రంగు, జాతి ప్రాతిపదికపై మనిషి మనిషి మధ్య వివక్షతను చూపే వారిని చట్టప్రకారం శిక్షించాలని రాష్ట్రపతి వి వి గిరి సూచించారు.

వెనుకబడిన ఈ సాంతంలో హరిజన కాలనీని సందర్శించిన అనంతరం ఒక సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ అస్పృశ్యతను ఖండించారు. దీనిని మనం నిర్మూలించకపోతే మన జాతీయత్వాన్ని గురించి మనకు గర్వించదగినదేదీ లేదని మనుషులు స్పష్టంచిన ఈ కులం, రంగు అంతరాలనుని నిర్మూలించాలని, హరిజనులను ఇతరులతో సమానమైన పౌరులుగా పరిగణించాలని రాష్ట్రపతి కోరారు.

కాంగ్రెస్‌తో సన్నిహిత సంబంధాలకై సిక్కిమ్ పార్టీ నాయకునిఆకాంక్ష

కలకత్తా, ఆగస్టు 5 (పి టి ఐ)

భారత జాతీయ కాంగ్రెస్‌తో సిక్కిమ్ కాంగ్రెస్ సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకొనాలని కాంక్షిస్తున్నదని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి ఎన్ కె రాయ్ తెలిపారు

దమ్ దమ్ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పూర్వం సిక్కిం రాజ్యం కాంగ్రెస్‌గాను వ్యవహరిస్తున్న తమ సంస్థ ఎ ఐ సి సి సమావేశాలకు పరిశీలకులను పంపేదని కొన్ని కారణాలవల్ల 1969లో ఈ సంబంధాన్ని తెంచుకొనవలసిందని రాయ్ తెలియచేశారు భారతదేశం పెద్ద పజాస్వామిక దేశమనందున భారత జాతీయ కాంగ్రెస్‌తో తమసంస్థ సన్నిహిత సంబంధాలను పెంచుకోదలచుకున్నదని ఆయన తెలిపారు

కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ ఆహ్వానంపై రాయ్ ఢిల్లీ వెళుతున్నారు.

ప్రధాని పంజాబ్ పర్యటన రద్దు

చండీగఢ్, ఆగస్టు 5 (పి టి ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆగస్టు 10వ తేదీనాడు పంజాబ్, హర్యానాపర్యటనకు వెళ్ళడం లేదు

Printed by K. N. Parasaram [illegible] for the Proprietors of The Deccan Chronicle Press 34, Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher K. N. Prasad [illegible]

కెనరా బ్యాంక్

ఆంధ్రప్రదేశ్‌ల